Regd. No. [illegible]

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 6-6-75

Double Knit
PANTS
100% Texturised

MODERN
STORES
Trunk Road - Nellore
Phone 421

Dealers: Binny, Mettur

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 23

వాసవి ప్రొవిజన్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.
మీ యింటి ముంగిటిలో
మీ నెలసరి చిల్లరసామానులు
ఒకేసారి వచ్చివుంటుంది.
మీ పట్టీ పంపండి
ఒకసారి పలుకరించండి!
ఫోను : 917



తూర్పు కనుమలగుండా పెన్నానది నెల్లూరు జిల్లాలో ప్రవేశించే సుందర దృశ్యం ఇదే సోమశిల నిర్మాణ స్థలం.

# కోరినవరాలిచ్చిపోయాడు వెంగళరావు!

## మంత్రులు సామంతులతో జిల్లాలో దిగ్విజయ యాత్ర

నలుగురు మంత్రులు, ఒక శాసనసభాపతి, ముగ్గురు పార్లమెంటు సభ్యులు, ఆరేడు మంది శాసనసభ్యులు, ఇంకా జి. వ. భేక్య నాది సామంతులు: జిల్లా కలెక్టరు, చీఫ్ ఇంజనీర్లు తక్కుంగల అధికారానధికార బృందం వెంట రాగా, అటు సూళ్ళూరుపేట శివార్ల నుంచి ఇటు సోమశిల గెమిడిదాకా రెండు రోజులు అగమేఘాలమీద పర్యటించి వచ్చా వెళ్ళారు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళ రావు. ఆయన పర్యటన వివరాలు సంక్షిప్తంగా ఇవి: 3 తేది ఉదయం సూళ్ళూరు పేటరాక, వందాయిటీ వారి సన్మాన స్వీకారం, తర్వాత షాపు సందర్శనం. అనంతరం సమితి సమావేశం



అక్కణ్ణుంచి గూడూరు. మొదట సమితి సమావేశం, టౌనుహాలుకు రెండోసారి పునాదిరాయి. తర్వాత మనుబోలులో కండ్లేటి పాకదల రైతుసభ; అప్పయ్యగేటువద్ద కనుపూరుకాల్వ అభినందన సభ, తర్వాత వెంకటాచలంలో డిటో సభ.

సాయంకాలానికి నెల్లూరు; వి. ఆర్. కాలేజీలో జి. వ. సమావేశం. తర్వాత డ్రెయినేజి పథక ప్రారంభం. కో. ఆ. బ్యాంకులో జి. కాం. బహిరంగ సభ.

4 తేది ఉదయం బుచ్చిరెడ్డి కలిగిరి రిజర్వాయరు రైతుల మినీసభ, తర్వాత గండిపాళెం శంకుస్థాపన. మధ్యాహ్నం మిదట ఆత్మకూరు సమితి సభ, సాయంకాలం సోమశిల పునాదిరాయిసభ. తర్వాత కామిరెడ్డిపాడు వింజారగిరి తిరుపతి - ఇవీ స్థూలంగా రెండు రోజుల కార్యక్రమసరళి. మధ్యేమధ్యే సన్మాన సమర్పయామి, పూలదండల దడదడశల్, దినపత్రాల గడబిడల్ సదా ఆదరణమూమి - ఉండనే ఉన్నాయనుకోండి!

మేజరిరిగేషనంత పొడుగున్న మైనరిరిగేషన్ మంత్రి ఆనం వెంకటరెడ్డి, మైనరిరిగేషన్‌కన్నా పొట్టిగావున్న మీడియమిరిగేషన్ మంత్రి వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు అద్యంతమూ కుడిభుజమంగా వుండగా; చల్లకొచ్చి ముంత దాచిపెట్టకుండా శెక్కరడంచే మునిసిపల్ మంత్రి నల్లా సుబ్బరాయుడు డ్రయినేజిపథక ప్రారంభందాకా; తెలుగు మహాసభం

—కొరవ 7వ పేజీలో

### గండిపాళెం సోమశిల శంకుస్థాపన

### రెడీమేడ్ కీర్తనలు!

ప్రశంసను నాయకుడు ఏకైక నాయకుడు, మహానాయకుడు, నమైక్యతా పరిరక్షణ పరాయణుడు, తెలుగుజాతి కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహావక్త, ప్రజ్ఞానిధి- ముఖ్యమంత్రి వెంగళరావుకు నక్షత్ర

### గద్యపద్యాత్మకం!

పొగడ్తల అగడ్తలు దాటించడంలో మంత్రులందే పైచెయ్యి. వాళ్లలోనూ మంత్రి వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడిది పెద్దచెయ్యి. అరవింద ... 'నవశకో', 'సారపుణ్యరత్నమువ్' - అయా పద్యాలు అయాయింది,

## విశేషాలు

తగిలించిన విశేషణాల్లో ఇవి కొన్ని మాత్రమే! 'ఇవన్నీ పరమామూలు కీర్తనలే; పేరు మార్చేశారి, ఎవరి ముఖ్యమంత్రికి తొడిగేరెడీమేడ్ పొగడ్తలే' - అని ఒక ప్రతిపక్షీయుని వ్యాఖ్య.

ఇక దినపత్రాల జోలికి పోతే శేషు, దీప్తితార, గంగను భూలోకానికి దించిన పరమశివుడు, వ్యవసాయాభివృద్ధి పరాయణుడు - వగైరా స్తోత్రపాఠాలతో శ్రోతల చెవులు తూట్లు పొడిచారు.

గద్యపద్యాత్మకంగా ముఖ్యమంత్రిని కీర్తించారు. భలాభళి!

### సిరుకార్చారు: తగువులీర్చాడు

సోమశిల సభలో జి.వ. సేమేగోరి "ముఖ్యమంత్రి వనితగా దాటే తీర్చేశారు. సోమశిలనేనుతెచ్చానంటే నేను తెచ్చానన్న పోటాపోటీలు యింక లేకుండాచేశారు. ఆమధ్య జిల్లా సభలో ఆర్. డి. ఆర్. ఆనం

—కొరవ 7వ పేజీలో

# నరబలి తీసుకున్న కనిగిరి జాతర!

## కాల్పుల్లో 12 మంది మరణించారా?

అన్ని గ్రామశక్తులు కోళ్ళు కొక్క రాయిలు బలితీసుకుంటే, కందుకూరు-కనిగిరి రోడ్డులో మాచెర్ల గ్రామ సమీపంలో వున్న గంగమ్మ నరబలినే తీసుకున్నది! జాతర అనే మాటే జుగుప్సాకరంగా వుంటుంది. అటువంటిది మే 29 తేది రాత్రి ఆ గంగమ్మ గడి దగ్గర జరిగిన మారణ హోమం, బీభత్స దృశ్యాలు కంటే స్వతంత్ర భూతం కావలసి వస్తున్నది.

ఒక విలేఖరి

ప్రత్యక్ష కథనాన్ని పూసగ్రుచ్చినట్లు చెప్పగలిగే-రు సేరుకాని, అనోట అనోట, బాధ్యతగల ముఖ్యుల నోట విన్న దానిని బట్టి ఆ సంఘటన మహాదారుణమైంది, అమానుషమైంది, రాక్షసమైంది అని చెప్పక తప్పదు.

మాచెర్ల, శేరు గ్రామస్థులు పరస్పర ద్వేష వైషమ్యాలు కలవారట. జాతరకు ఇరు గ్రామాలవారు ప్రభలు కట్టుకొని వచ్చారట. ఒకరిది ముందు నిలిచిందట; రెండవ వారిది వెనుక దిక్కింది. వెనుకవారు ముందుకు పోవాలని ప్రయత్నం. ఇసుకవేస్తే రాలని జనం. ఆ జనసమ్మర్దంలో ప్రభను ముందుకు తీసుకరావడం ప్రమాదకరమని కనిగిరి సబ్ ఇన్స్పెక్టరు హెచ్చరించాడట. ఆ హెచ్చరికను లక్ష్యపెట్టకుండా ముందుకు త్రోసుకపోవడానికి పూనుకరించారేమో, ఎస్. ఐ. తన లాఠీకర్రతో ప్రభ బండికి కట్టబడివున్న ఎద్దుల కొమ్ములమీద దిన్నగా కొట్టాడట. అంతే; ఆ బండిని తోలుతుండిన వ్యక్తి నాగలిమీదనే నిలబడి లాఠీకర్రతో కాబోలు ఎస్. ఐ ని బాదాడట. ఆ దెబ్బతో క్రిందవున్న ఆ ప్రభ యిలాకా వారందరూ ఎస్. ఐ. మీద దౌర్జన్యానికి పూనుకున్నారట. జనం పోలీస్‌మీద పడింది; పరిస్థితి అదుపు తప్పిపోయింది. పోలీస్ అనేవాడు బ్రతకడనే భయంకర పరిస్థితి ఏర్పడింది. కాల్పులు ప్రారంభమైనాయి. జనం చెదిరిపోయారు. మందు అయిపోయింది దాంతో మరి కర్రల స్వైర విహారం ప్రారంభమైంది. "మందు అయిపోయింది భయం లేదు. పోలీసువాళ్ళను హతంచేయండి" అనే గావుకేకలు మైక్‌లో ప్రసారం అయినాయి ప్రభ తోటి వుండిన జనరేటర్లు ఆపివేయబడ్డాయి; లైట్లు ఆరిపోయాయి; దిమ్మ చీకటి; అంతా బీభత్సంగా తయారైంది. ఆత్మరక్షణకు ఎస్. ఐ, కొందరు పోలీస్ వాళ్ళు గంగమ్మగుడిలోదూరి తలుపు వేసుకున్నారు. జనం చెత్తచెదారంవేసి గుడికి నిప్పుపెట్టారు. ఊపిరిసలపక ఇద్దరు కానిస్టేబిల్స్ బయటకు పరుగెత్తారు. జనం ఆ యిద్దరిని పట్టుకొని కిందపడేసి పైన తాటాకులు వగైరాలువేసి అయిల్‌పోసి నిప్పు పెట్టారు. పాపం, ఆ మంటలకు ఆహా తహతహా తలఎత్తిన ఆ కానిస్టేబుల్స్‌ను జనం కర్రలతో దిమ్మకొట్టారట. ఆ కానిస్టేబిల్స్ యిద్దరూ సజీవంగానే దహనమైపోయారు.

ఇక కొంతసేపు వుంటే, పోలీసు పురగనేదాన్ని అక్కడ లేకుండాచేసి వుండరేమోనని పించింది. పోలీస్ పోయిన తర్వాత పరిస్థితి మరెంత వుద్రేకంగా తయారై వుండేదో, విషమి దివుండేదో వూహించలేము. ఇంతలో కోపోద్రిక్తులైన ప్రజలనుండి తప్పించుకొని పోయిన సి. ఐ. కనిగిరి నుండి తోటలతో రావడం, కాల్పులు జరపడం, దాంతో జనం చెల్లాచెదరైపోవడం, పరిస్థితి అదుపుకురావడం

—కొరవ 8 వ పేజీలో



గూడూరు మాలవ్యానగర్‌లో 80 వేలతో నిర్మింపబడిన పోస్టాఫీస్ భవనానికి ప్రవేశోత్సవం జరుపుతున్న పి. ఎం. జి. – పి. ఎస్. రామనాధ; అధ్యక్షించిన ఎం. పి. – జనార్దనరెడ్డి.

# జిల్లా వార్తలు

### గృహ దహనాలు

గత 22 తేది రాత్రి రాపూరు సమితి రావు గ్రామం గుండవోలలో దాదాపు 61 ఇళ్ళు కాలిపోయ్యాయి ఇది ప్రమాదం కాదు; దుర్బుద్ధితోనే జరిపిన దహనకాండ ఆ ఊరు శ్రీ ఆదినారాయణరెడ్డిగారి ప్రతి కక్షులు ఆయన గడ్డివాములు తగులబెట్టారని, ఆమంటలు పూరిలోని 60 ఇండ్లను దహించివేశాయని చెప్తున్నారు.

ఆదినారాయణరెడ్డి అనుకూలురైన రాపూరు హాస్టల్ వార్డెన్నా తలపగుల గొట్టారని, ఆదినారాయణరెడ్డి ఆతన్నితీసుకొని నెల్లూరు హాస్పిటల్‌కురాగా, ఆ సమయంలో ఈ దహనకాండ జరిగిందని అంటున్నారు.

గ్రామాలలోని పార్టీలు ఎంత విద్రోహకరంగా వ్యవహరిస్తున్నాయో చూడండి!

### నవ్వుతూ చావు

నవ్వుతూ చావడమనేది అరుదైన విషయం. గూడూరు తాలూకా జయంపులో అటువంటి పుణ్యమరణం ఒకటి సంభవించింది.

గూడూరు రామపరెడ్డి (59) తన స్నేహితుడు చావలపల్లి పోలిరెడ్డి యింటికి పోయాడు వాళ్ళు మామిడి పండు కోసి పెడతామన్నారట. ఇప్పుడే టిఫిన్ చేశాను, పొట్టం కట్టిస్తే ఇంటికిపోయి తింటాను అని చమత్కారంగా నవ్వుతూ అన్నాడట. ఆ నవ్వు ఆగలేదు; నవ్వుతూ నవ్వుతూనే కూలిపోయాడు

ఆత్మకూరు తాలూకా వెంగంపల్లి గత 28 తేది అర్థరాత్రి అగ్నిప్రమాదానికి గురియైంది. 95 ఇండ్లు కాలిపోయ్యాయి; ప్రాణనష్టంలేదుకాని, ఆస్తినష్టం సుమారు రెండు లక్షల రూపాయలు వుంటుందని ఆ గ్రామస్థులొకరు వ్రాస్తున్నారు. తాసిల్దారు, ఆర్. ఐ గార్లు వచ్చిచూచి పోయారట.

ఒక సంతోషవార్త! నెల్లూరు అగ్నిమాపకదళం ఎవరు పిలిచినా రావడానికి సిద్ధంగా వుందట. పెట్రోలుకు గ్రాంటు పుష్కలంగా వుందట; వాహనాలు సరైన స్థితిలో వున్నాయట. అవసరమైనవాళ్ళు నెల్లూరు 101 కి ఫోన్ చేయవచ్చు

### కలిచేడుకు బియ్యంలేవు!

కలిచేడు వగైరా మైనింగు కేంద్రాలలోని డిపోలకుబియ్యంకోటా నామకార్థంగా యిస్తున్నారని; మనిషికి నెలకు ½ కిలో కూడా అందడంలేదని, ప్రజలు కార్మికులు అలమటిస్తున్నారని శ్రీ ఎస్ మహబూబ్ బాషా వ్రాస్తున్నారు.

డి. ఆర్ ఓ. గారూ! మీ నోటీస్‌కు రాలేదా?

### కావలి శానిటరి ఇన్‌స్పెక్టరు


ఒక మునిసిపల్ కార్మికుణ్ణి కొట్టాడని ఆరెస్టు గావింపబడి, ఉద్యోగంనుండి సస్పెండు చెయ్యబడిన శానిటరి ఇన్‌స్పెక్టరు శ్రీ నాగభూషణం సస్పెన్షన్ ప్రభుత్వం రద్దుచేసింది. సస్పెన్షన్ అక్రమమని భావిస్తూ, సస్పెన్షన్‌కాలాన్ని వుద్యోగంలో వున్నట్లే పరిగణించవలసిందిగాకూడా వుత్తరువు చేసిందట. ఆతను ? తేది విజయుడుగా డ్యూటీలో చేరాడు.

—కొరవ 8 వ పేజీలో


ప్రపంచ బ్యాంకు పథకంక్రింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఈ ట్రాక్టర్లు లభ్యమవుతున్నాయి

IMT 533

ఈ ట్రాక్టరు భారత రైతాంగం అభిమానించే ఎం. ఎఫ్. 1035 వంటిదే! తొలుత యుగోస్లావియాలో మేసి ఫెర్గుసన్ లైసెన్సుతో తయారుచేయబడే ఐ. యం. టి 533 ట్రాక్టరు ప్రపంచ బ్యాంకు పథకంక్రింద మీరు పొందవచ్చును. ఇది ఇండియాలో తయారగుచున్న మేసి ఫెర్గుసన్ 1035 వంటిదే. దీనినే భారత కృషీవలులు తొలి యెన్నిక చేస్తున్నారని ఖ్యాతిచెందింది. ఐ. యం టి 533 ట్రాక్టరు మనదేశపు పరిస్థితులకు తగివున్నది. దానికి పెర్కిన్సు నమూనా మూడు సిలిండర్ల డీజలు ఇంజను-డి 35 హార్సు పవరు (2000 ఆర్. పి. యం.) కలిగియున్నది. అద్వితీయమైన హైడ్రాలిక్ సిస్టం యీ ట్రాక్టరను సమైక్యముచేయుచు పరిపూర్ణమైన వ్యావసాయిక యంత్రముగా రూపొందింపబడింది. ఐ. యం. టి 533 కు ఎం. ఎఫ్ 1035 కు వున్న అన్ని హంగులూ వున్నాయి. ఈ రెండు ట్రాక్టర్ల భాగాలు ఒకదానివి ఇంకొకదానికి సరిపడతాయి.



TAFE

ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్

ఇతర వివరములకు

ఎం. జి. బ్రదర్స్, ఫోన్: 906
పొగతోట - నెల్లూరు
బ్రాంచి: నాయుడు బిల్డింగ్స్
చిత్తూరు (ఫోన్: 686)

# శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానం

వరిగొండ - నెల్లూరు తాలూకా.

ఈ 19-6-1975 ది గురువారం ఉదయం గం॥ 9-34 నుండి 11-41 లోగా శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్యులు

## శ్రీ శ్రీ శ్రీ జయేన్ద్ర సరస్వతి

మహాస్వాములవారి అధ్వర్యమున శ్రీ అమ్మవారి నూతన శిలా విగ్రహప్రతిష్ఠ, కుంభాభిషేకము త్రయాహ్నికముగా జరిపించబడును మరియు నూతన విఘ్నేశ్వర, నాగబింబ ప్రతిష్ఠలు: 17-6-75 తేది మొదలు 19-6-75 తేదివరకు, శాస్త్రోక్తముగా కార్యక్రమములు జరుగును. భక్తులు ఎల్లరు విచ్చేసి అమ్మవారి అనుగ్రహమునకు పాత్రులు కావలసిందిగా ప్రార్థించుచున్నాము.

భక్తజన విధేయులు,

**దేవస్థాన పాలకవర్గము.**

## ముఖ్య ప్రకటన

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట వాస్తవ్యులు ఇమ్మానేని సుబ్బారావుగారి కుమారుడు ఈశ్వరరావు అను నేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది యేమనగా: సూళ్ళూరుపేట బాపూజీరోడ్డులోవున్న శ్రీ బాలాజీ ఫైనాన్సు కార్పొరేషనులో ఒక భాగస్తుడుగావున్న నేను 31-3-75 తేది నుండి సదరు భాగస్వామ్యంను రద్దుపర్చుకున్నాను. కావున పై కార్పొరేషను జరుపు లావాదేవీలకు నాకు ఎలాంటి సంబంధం లేదని గుర్తించేది.

ఇట్లు

ఇమ్మానేని ఈశ్వరరావు.

## ఆంధ్ర మహిళామండలి, గూడూరు.

మామండలి ప్రాంగణమున 14-6-75 తేది మొదలు వరుసగ మూడు దినములు

**త్యాగరాజ ఉత్సవములు**

జరుపబడును

ప్రతిదినము సాయంత్రము 6-30 గం. లకు:-

14-6-75 తేది శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్
15-6-75 తేది శ్రీమతి శెల్లా ఉపేంద్రజా
16-6-75 తేది శ్రీ వి. రామచంద్రన్ గార్లచే గానకచ్చేరీలు ఏర్పాటుచేయబడినవి. అందరు విచ్చేసి సభలను జయప్రదముగాచేయ ప్రార్థన

డి. దేవకిరెడ్డి - అధ్యక్షురాలు.
పి. ఎస్. లక్ష్మీమదన్ మోహన్
కార్యదర్శిని.

ఫోను : కామధేను  రిజి : 1499

# సదరన్ సీడ్స్ కార్పొరేషన్

**సోనా విత్తనముల ఉత్పత్తిదారులు**

16/180 ట్రంకురోడ్డు, నెల్లూరు - 1.

విత్తనోత్పత్తిలో ఎన్నో సంవత్సరముల గణనీయమైన అనుభవం కలిగిన ప్రవీణులచే శాస్త్రీయంగా హైబ్రిడ్, హైఈల్డింగ్ విత్తనములను ఉత్పత్తిచేసి, అత్యాధునికమైన యంత్రముతో శుద్ధిచేసి రైతాంగమునకు అందించే ఉన్నతలక్ష్యంతో నెల్లూరులో ప్రారంభించబడినసంస్థ.

ప్రస్తుతం మావద్ద లభించు విత్తనములు

- ★ వెర్రితెగులును తట్టుకొనగలిగిన క్రొత్తరకం హైబ్రిడ్ సజ్జ హెచ్. బి 3, హెచ్, బి. 4.
- ★ జొన్న నెం. 1, మరియు అత్యధిక దిగుబడినిచ్చు క్రొత్తరకం నెం. 5 ★ మొక్కజొన్న గంగ 5.
- ★ రాగి (కళ్యాణి, గోదావరి) ★ మరియు అన్ని రకముల అధిక దిగుబడి వరి రకాలు.

— ఆథరైజ్డ్ స్టాకిస్టులు —

(1) ఫార్మర్ సీడ్ సెంటర్ (షెడ్యూల్ ఎస్ & కం. కె. వి. ఆర్. పెట్రోలు షెడ్డు ఎదురుగా) ట్రంకరోడ్డు, నెల్లూరు
(2) బాలాజీ ఫెర్టిలైజర్సు & కెమికల్సు. (కోఆపరేటివ్ బ్యాంకి ప్రక్కన) గాంధీనగర్, నెల్లూరు.




భారతదేశములో ఎక్కువగ తయారగుచు, పనిచేయుచున్న

## ఇంటర్నేషనల్

B-275, 35 H. P.

## ట్రాక్టర్లు

యిప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచ బ్యాంకు పథకం ద్వారా లభ్యమవుతున్నాయి!

★

యింటర్నేషనల్ బి-275 ట్రాక్టరు 35 హార్సు పవరు, ఆటోమేటిక్ డ్రాఫ్టు మరియు పొజిషన్ కంట్రోలు, 4 సిలెండర్లు, 8 ఫార్వర్డ్ మరియు 2 రివర్సు గేరులు, డీలక్సు సీటు, డిస్కుబ్రేకులు, డిఫరెన్షియల్ లాకు ట్రాన్సిమిషన్, P. T. O. మరియు 3 పాయింట్ల లింకేజ్‌తో యిప్పుడు లభ్యమవుచున్నది.

మిగత వివరములకు సంప్రదించండి

**బాలాజి ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్**

ఆఫీసు 1049 —ఫోన్— రెసిడెన్సు 765

ఉయ్యాలకాలువరోడ్డు - 15/529 R. R. స్ట్రీట్ నెల్లూరు - 524001


Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thipparathivari Street, Nellore A. P.